

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

శనివారం 7 మార్చి 2026 పేజీలు 13


రాష్ట్ర ప్రజలకు

# మెరుగైన సేవలు

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్






రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 6 ) :

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మిగతా 3లో

మూసివేసిన గేట్లు తెరిపించిన

# హైడ్రా అధికారులు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 06)ః పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో అసోసియేషన్ మూసివేసిన గేట్లను హైడ్రా అధికారులు తెరిపించారు. అత్యవసర పరిస్థితుల్లో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిసింది. పోచారం సంస్కృతి టౌన్‌షిప్‌లో భద్రతా కారణాలతో టౌన్‌షిప్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కొంతకాలంగా పలు గేట్లను మూసివేసినట్లు సమాచారం. అయితే ఈ కారణంగా అత్యవసర పరిస్థితులు, ఇతర అవసరాల సమయంలో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొందరు కాలనీ పెద్దలు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం టౌన్‌షిప్‌ను సందర్శించారు. మూసివేసిన గేట్లను వెంటనే తెరిపించి ప్రజలకు రాకపోకలు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని అసోసియేషన్ సభ్యులను హెచ్చరించారు. అవసరం ఉన్న చోట సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని కూడా సూచించినట్లు స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సీనియర్ సిటిజన్స్, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి06)ః యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహకులు విష్ణువర్ధన్‌రెడ్డి ఏర్పాటు చేసిన యోకోమా, కాంటినెంటల్ టైర్ల డిస్ట్రిబ్యూటర్ షాపును ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... యువత ప్రభుత్వ ఉద్యోగాలంటూ సమయాన్ని వృథా చేసుకోవద్దని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నాణ్యమైన వస్తువులు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి, అత్తెల్లి మనీషాఅనంత్‌రెడ్డి, మీనాక్షిసత్యనారాయణ, మాధవియాదిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ స్థాపన అందరి బాధ్యత

- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా
- కొడంగల్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా 2కే రన్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 6 ): డ్రగ్స్ రహిత సమాజ స్థాపన అందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం కొడంగల్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పిల్లల భద్రత-డ్రగ్స్‌కు అడ్డుకట్ట అనే అంశంపై 2కే రన్ నిర్వహించారు. మిగతా 3లో





సూర్య
www.suryaa.com

శనివారం
7 మార్చి 2026


# బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నూతన కమిటీ

▶▶ నియోజకవర్గం అధ్యక్షులు పల్స కిరణ్ గణేష్ గౌడ్ ▶▶ నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(మార్చి 06): మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నూతన కమిటీ నియమించారు. శుక్రవారం మాజీ మంత్రి,బీఆర్ఎస్ఎల్‌పి ఉప నేత, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సమక్షంలో రాష్ట్ర కార్యదర్శి షేర్ రామన్ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నుకుని అధికారికగా నియామకత్రాలు అందించారు. ఈసందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ...విద్యార్థుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపుతూ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్‌లకై పోరాడాలని పేర్కొన్నారు.

★ నియోజకవర్గం బీఆర్ఎస్‌వి ప్రధానకార్యదర్శిగా పొన్న ప్రశాంత్ పటేల్ : బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నియోజకవర్గం ప్రధానకార్యదర్శి కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామానికి చెందిన పొన్న ప్రశాంత్ పటేల్



నియమితులయ్యారు. శుక్రవారం మాజీ మంత్రి,బీఆర్ఎస్ఎల్‌పి ఉప నేత, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సమక్షంలో రాష్ట్ర కార్యదర్శి షేర్ రామన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. నియోజకవర్గం ప్రధానకార్యదర్శిగా నియామకపత్రం అందుకున్న ప్రశాంత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని, విద్యార్థుల సమస్యలను తీర్చడంతో ప్రభుత్వం విఫలమైనదని విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడుతామని తెలిపారు.

# కారు దిగి కమలం పట్టనున్న మాజీ కార్పొరేటర్




▶▶ బీఆర్ఎస్‌కు షాక్ బీజేపీలోకి మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి

▶▶ జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు బీజేపీ మైండ్ గేమ్

▶▶ క్యూలో మరికొంతమంది కాంగ్రెస్, బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు

బాలాపూర్, మేజర్ న్యూస్ ( మార్చి 06): క్యూలో రాజకీయ వర్గాల్లో చర్చ..జిల్లెలగూడ, బడంగ్‌పేట్ రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. జిల్లెలగూడ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలే సూచనలు కనిపిస్తున్నాయి. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ వార్డు మాజీ కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని జిల్లెలగూడ డివిజన్‌లో ఈ అంశం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారిందిని పలువురు అనుకుంటున్నారు. ఈనెల మార్చి 8వ తేదీన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రా రావు సమక్షంలో వారు బీజేపీ కండువా కప్పుకునే అవకాశముందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాన్ని ఆమె ( ఆయన) అనుచరుల వర్గాలు కూడా ధృవీకరిస్తున్నట్లు తెలుస్తోందిని పలువురు తెలిపారు.ఈ సందర్భంగా మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కొంతమందికే ప్రాధాన్యత ఇస్తూ, మిగతా నాయకులను పట్టించుకోవడం లేదని ఆమె( ఆయన) అభిప్రాయపడినట్లు చెబుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీ లో కొనసాగితే భవిష్యత్ లేదనే భావనతోనే బీజేపీలో చేరాలని నిర్ణయం తీసుకున్నామని ఆమె అనుచరులతో చెప్పినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇదిలా ఉండగా, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ నాయకత్వం ఇతర పార్టీల నాయకులను తమవైపు ఆకర్షించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు కూడా బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని సమాచారం.ప్రస్తుతం జిల్లెలగూడ, బడంగ్‌పేట్ పరిసర ప్రాంతాల్లో పార్టీ మార్పులపై విస్తృత చర్చలు సాగుతున్నాయి. మరికొందరు మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు కూడా త్వరలోనే కమలం పార్టీ వైపు అడుగులు వేయనున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయని పలువురు గుసగుసలు వినబడుతున్నాయి.జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ పరిణామాలు స్థానిక రాజకీయాల్లో మరింత ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ఎవరెవరు పార్టీలు మారతారు, ఎలాంటి రాజకీయ సమీకరణాలు ఏర్పడతాయో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. నాయకులు మరికొందరు బిజెపిలో చేరేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని ప్రాముఖ్య బిజెపి నాయకులు బహిరంగంగా చెప్పడం గమనార్హం. వేచి చూడాలి ఏం జరుగుతుందో.. ఎంతమంది ఎవరెవరు చేరుతారో...

## 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగస్వాములు కావాలి : సర్పంచ్ సరికొండ పాండు

### 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 06): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమాన్ని విజయవతం చేయాలని సర్పంచ్ సరికొండ పాండు కోరారు. శుక్రవారం కందుకూరు గ్రామ పంచాయతీ మండల పరిషత్ ఆవరణలో ఎంపీడీవో సరిత, తహసీల్దార్ గోపాల్, సర్పంచ్ పాండు, ఉపసర్పంచ్ మమతగౌడ్, వార్డు సభ్యులు,అధికారులు పాల్గొని ఉత్సాహంగా ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామంలో మౌలిక వసతుల క ల్పన, శ్రమదానం,పరిసరాల పరిశుభ్రత, హరితహారం వంటి పనులలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని, చీపురుతో చెత్తను తొలగిస్తూ శ్రమదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో గీత, పంచాయతీ కార్యదర్శి సురేందర్ గౌడ్, వార్డు సభ్యులు నిమ్మ రాజశేఖర్‌రెడ్డి, కందడి నర్సింహ,మోటె రమేష్, సిరిగిరి కవిత,తాళ్ల కార్తిక్,గాదే రవీందర్,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యం : జీడీసీ

- బడంగ్‌పేట్‌లో ఉచిత వైద్య శిబిరం - బీపీ, షుగర్, దంతం, కంటి పరీక్షలు విద్యార్థుల నుంచి విశేష స్పందన



బాలాపూర్, మేజర్ న్యూస్ (మార్చి 06):విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత ఆరోగ్య పరీక్షా శిబిరం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జీడీసీ బడంగ్‌పేట్ ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. ప్రసాద్ ఆధ్వర్యంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ? సంయుక్తంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కార్యక్రమ సమన్వయాన్ని ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్లు డా. చి. వెంకట్ రెడ్డి, డా. ఎన్. జ్యోతి సమర్థవంతంగా నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరంలో ప్రముఖ వైద్య సంస్థ విజయ డయాగ్నస్టిక్ సెంటర్ వైద్య బృందం పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు.

ముఖ్యంగా బీపీ, షుగర్, హీమోగ్లోబిన్, బాడీ మాస్ ఇండెక్స్ (బి ఏం ఐ ) వంటి పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితిపై వివరమైన సూచనలు అందించారు. అలాగే విజయ డెంటల్ టీమ్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి నోటి ఆరోగ్యంపై అవగాహన కల్పించిందిని పేర్కొన్నారు.మరోవైపు అమెరికన్స్ ఐ ఇన్‌స్టిట్యూట్ వైద్యులు కంటి పరీక్షలు చేసి అవసరమైన వైద్య సలహాలు అందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. ప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇలాంటి ఆరోగ్య శిబిరాలు విద్యార్థుల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. రాజ్‌కుమార్, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా. రామరాజ్, ఇంగ్లీష్ విభాగం అధ్యాపకులు డా. రేవతి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మరియు గణిత విభాగం నర్సిహరాజ్, కామర్స్ విభాగం సుస్మిత, ఇంగ్లీష్ విభాగం సురేందర్, పొలిటికల్ సైన్స్ విభాగం రోహిత్, హిస్టరీ విభాగం వెంకన్న, కామర్స్ విభాగం నర్సింహ సర్, తెలుగు విభాగం విజయశ్రీ, ఫిజిక్స్ విభాగం డా. కిరణ్మయి, కంప్యూటర్ సైన్స్ విభాగం సురేష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ శిబిరంలో పాల్గొని తమ ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు పొందారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు చురుకుగా సేవలు అందించారు.

## విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సమ్మె చేపట్టిన మీటర్ రీడింగ్ కార్మికులు




కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 06): దక్షిణ తెలంగాణ విద్యుత్ సంస్థ పరిధిలో పనిచేస్తున్న మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగ భద్రత కల్పించాలని కందుకూరు డివిజన్ అధ్యక్షులు ఆమనగంటి నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ముందు సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ పద్ధతిలో స్పాట్ బిల్లర్లుగా పని చేస్తున్నా మాకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదన్నారు. చాలిచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 30 రోజులు పనిదినాలు కల్పించాలని,జీవో 11 ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, సబ్ స్టేషన్‌ల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో ఐటీఐ ఉత్తీర్ణత కలిగిన మామీటర్ రీడర్లతో భర్తీ చేయాలని, ఐటీఐ లేని కార్మికులను వారి అర్హతను భట్టి మిగిలిన విభాగాలను తీసుకోవాలని కోరారు. ఈ నెల 1 నుండి దర్నా నిర్వహిస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని, మా సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివిజన్‌లోని కందుకూరు,మహేశ్వరం, ఆమనుగల్లు సబ్ డివిజన్‌లోని మీటర్ రీడర్లు శివ,మహేందర్,భరత్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వేమ్ నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అంకం శ్రీనివాస్



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 06) కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎన్ని కవుతున్న ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు వేమ్ నరేందర్ రెడ్డి ని శుక్రవారం మర్యా దపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్.

# డ్రగ్స్ రహిత సమాజ స్థాపన అందరి బాధ్యత



**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ రాష్ట్ర ఈగల్ టీమ్ డైరెక్టర్ సందీప్ శ్యాండిల్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్పీ స్నేహ మెహ్రా జెండా ఊపి ప్రారంభించారు. డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ సే నో టు డ్రగ్స్, డ్రగ్ ఫ్రీ తెలంగాణ అంటూ విద్యార్థులు, యువత నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన నేటి విద్యార్థులే రేపటి భారత పౌరులని, వారిని మాదక ద్రవ్యాల మహమ్మారి నుంచి కాపాడుకోవడం సమాజంలోని ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థి దశ నుంచే డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. యువత తమ శక్తిని క్రీడలు, విద్య, ఇతర నిర్మాణాత్మక కార్యక్రమాల వైపు మళ్లించుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ విభాగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే భయపడకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ వ్యాపారంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని, యువత భవిష్యత్తును కాపాడటమే పోలీసు, ఈగల్ టీమ్‌ల ప్రధాన ఉద్దేశం అన్నారు. మహిళలు విద్య, ఉద్యోగం, క్రీడలు ఇతర రంగాల్లో రాణించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ అవగాహన కార్యక్రమం కేవలం కొడంగల్‌కే పరిమితం కాకుండా వికారాబాద్ జిల్లాలోని 20 పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని 76 గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో అవగాహన ర్యాలీలు, సమావేశాలు, విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతలో డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం తీసుకువస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణలో పోలీసులు, ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమైందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం శ్రద్ధ వహించాలని, విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. సమాజంలోని ప్రతీ ఒక్కరూ నడుం బిగించి డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీమ్ అదనపు ఎస్పీ కృష్ణమూర్తి, జిల్లా అదనపు ఎస్పీ రాములునాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, కొడంగల్ తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో ఉషశ్రీ, సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎంఈవో రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, కమిషనర్ బలరాంనాయక్, ఎస్సై సత్యనారాయణ, ఈగల్ టీమ్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు, కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలతో భూమి ఆక్రమణకు యత్నం

▶▶ తండ్రి, కుమారుడిని అరెస్ట్ చేసిన కీసర పోలీసులు ▶▶ భూమి కొనుగోలు ముందు పత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలి ▶▶ కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు

కీసర, మేజర్ న్యూస్ (మార్చి 06)ః కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని చీర్యాల గ్రామం సర్వే నంబర్ 71లో ఉన్న ప్లాట్ నంబర్?71కు సంబంధించిన భూ వివాదంలో నకిలీ పత్రాలు తయారు చేసి భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఇద్దరు నిందితులను కీసర పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. అరెస్టైన వారు సింగిరెడ్డి సంజీవ రెడ్డి, అతని కుమారుడు సింగిరెడ్డి శశిధర్ రెడ్డి. వివరాల్లోకి వెళితే సికింద్రాబాద్‌లోని లోతుకుంట నివాసి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఇక్బాల్ చంద్ భాటియా (80) 1984 సెప్టెంబర్ 18న చీర్యాల గ్రామంలోని సర్వే నంబర్ 71లో ఉన్న ప్లాట్ నంబర్?71ను కొనుగోలు చేసి అప్పటి నుంచి ఆ స్థలాన్ని శాంతియుతంగా అనుభవిస్తూ వస్తున్నారు. అయితే 2025 డిసెంబర్ 16 సాయంత్రం సింగిరెడ్డి సంజీవ రెడ్డి, అతని కుమారుడు శశిధర్ రెడ్డి ఆ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి భూమి యజమానిని దుర్భాషలతో దూషించి బెదిరించినట్లు తెలిసింది. అదే విధంగా డిసెంబర్ 17న మళ్లీ అక్కడికి వెళ్లి నిర్మాణంలో ఉన్న కంపౌండ్ గోడను ధ్వంసం చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కీసర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితులు "త్రిశూల్ ఎంక్లేవ్ లేఅవుట్" పేరుతో గ్రామపంచాయతీ అనుమతి ఉందని ఒక లేఅవుట్ పత్రాన్ని సమర్పించారు. అయితే పోలీసుల విచారణలో ఆ లేఅవుట్ పత్రం పూర్తిగా నకిలీ, కల్పిత పత్రం అని తేలింది. భూమిని ఆక్రమించేందుకు ఉద్దేశపూర్వకంగా ఆ నకిలీ పత్రాలను తయారు చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో మార్చి 5, 2026న సంజీవ రెడ్డి, శశిధర్ రెడ్డిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు కీసర పోలీస్ స్టేషన్ సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు తెలిపారు.

## భూమి కొనుగోలు ముందు పత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలి: సీఐ

భూములు కొనుగోలు చేసే ముందు అసలు సేల్ డీడ్‌ను పరిశీలించడంతో పాటు సంబంధిత పత్రాలను న్యాయ నిపుణుల వద్ద తనిఖీ చేయించుకోవాలని పోలీసులు సూచించారు. సర్వే నంబర్లు, లేఅవుట్ అనుమతులను సంబంధిత అధికారులతో ధృవీకరించుకోవాలని, రెవెన్యూ రికార్డులు, పంచాయతీ లేదా మున్సిపల్ అనుమతులను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. తక్కువ ధరకు భూములు విక్రయిస్తామని చెప్పిన సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు



**మొదటిపేజీ తరువాయి...** ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి. మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణరెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు.

ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యల పరిష్కారం
జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమం అందని వారిని గుర్తించి నిర్లక్ష్యం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులకు సూచించారు.

అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు
శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించాలని శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వద్దకే అధికారులు వస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ రేషన్ కార్డులు అందని వారికి రేషన్ కార్డులు ఇచ్చేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు
జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తెలిపారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలె యాదయ్య, వీర్లపల్లి శంకర్, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాన్ని పాడుచేసుకోవద్దు

– పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ – పెద్దేముల్ మండలంలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి




పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి -06): యువత మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలు మరియు సమాజాన్ని ప్రభావితం చేస్తుందని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్‌ప్రసాద్, ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, ఎంపీడీఓ రతన్‌సింగ్‌లు అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలో ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యక్రమాన్ని మండల అధికారులు కందనెల్లి, మంబాపూర్, పెద్దేముల్, గాజీపూర్ ప్రారంభం చేశారు. పిల్లల భద్రత - డ్రక్స్‌కు అడ్డుకట్ట అనే అంశాలపై గ్రామాలల్లో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ,జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్‌తో పాటు పలు శాఖల అధికారులు ర్యాలీలు నిర్వహించి విద్యార్థులకు గ్రామ ప్రజలకు అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత , మరియు విద్యార్థులు మత్తు పదార్థాల భారిన పడకుండా సమాజంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు బాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పిల్లల భద్రత డ్రక్స్‌కు అడ్డు కట్ట అనే కార్యక్రమం ద్వార విద్యార్థులకు అవగాహణ కల్పించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాలల్లో మత్తు పదార్థాల (నార్కోటీక్స్)కు సంబందించిన ఏమైన అనుమానస్పద కార్యక్రమాలు కనబడితే వెంటనే 1098కు సమాచారం ఇవ్వాలని , లేదా 87126 71111 వాట్సఫ్ నెంబర్‌కు వివరాలు పంపాలని సూచించారు. సమాచారం ఇందించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుందన్నారు. అంతేగాకుండా వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్, ఎంపీడీఓ రతన్‌సింగ్, ఎంఈఓ నర్సింగ్‌రావు, నార్కోటిక్స ఇన్స్‌పెక్టర్ దిలీప్‌కుమార్, (ఈగల్ ఫోర్స్), మండల ఎక్సైజ్ శాఖ అధికారులు ,పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు, మరియు గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో పాటు యువకులు తదితరులు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తాం

## -అన్ని వార్డుల్లో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక చేపట్టాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి06)ః ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్‌రెడ్డి,మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, మంగలి కళ్యాణియాదగిరి పర్యటించి వార్డు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో డ్రైనేజ్, రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని వారి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని,



ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా వారు సానుకూలంగా స్పందిస్తూ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని, ఇండ్లు లేనివారికి ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో ఇండ్లు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 99రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్‌లోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మున్సిపల్ అభివృద్దిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికారులు రాఘవేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## -మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి06)ః మున్సిపల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన పెద్దోళ్ల దయాకర్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు కౌన్సిలర్ దయాకర్‌ను శాలువతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ....వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వార్డు అభివృద్దికి కృషి చేయాలన్నారు. మున్సిపల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున్న నిధులు మంజూరు చేస్తుందన్నారు. అనంతరం వార్డు ప్రజలకు పండుగ పేరుతో భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీమున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, జిల్లా యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు కుంచం శ్రీనివాస్, సామ మాణిక్యరెడ్డి, వెంకట్‌రెడ్డి, జైశంకర్‌గౌడ్, ఆశోక్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్న మోడీ సర్కార్

## ★ సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 06) : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని తిప్పాయిగూడ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఆనాటి యూపీఏ ప్రభుత్వం 2005 సంవత్సరంలో వామపక్షాల ఒత్తిడితో అమలులోకి తెచ్చిందన్నారు. కానీ నేడు మోడీ ప్రభుత్వం బి.వి రాంజీ పేరుతో చట్ట సవరణ చేసి ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. అందులో భాగమే రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయిస్తే తప్ప పనులు జరగబోవన్నారు . కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తుందని తెలిపారు. గతంలో కేంద్రమే 90 శాతం నిధులు కేటాయిస్తుండేదని గుర్తుచేశారు. ఈ సవరణతో ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే కుట్ర చేస్తున్నారని, సహించేది లేదని అన్నారు. గ్రామీణ పేదలకు 100రోజుల ఉపాధి పని కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నప్పటికీ, ప్రస్తుతం పని దినాలు తగ్గించడం, బిల్లులు ఆలస్యం చేయడం వంటి చర్యలతో



కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. పేదల కోసం తీసుకొచ్చిన ఈ చట్టాన్ని బలహీనపరిచే విధంగా మోడీ సర్కార్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 24న డిల్లీలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, గ్రామశాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, నాయకులు ఒగ్గు ప్రభాకర్, బుర్రి యాదయ్య, వలిగొండ మహేష్, ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.

# సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్06): సమస్యలు లేని ప్రాంతంగా జల్ పల్లి సర్కిల్ ను తీర్చి దిద్దుతామని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ అన్నారు. ఈ మేరకు గురువారం జల్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్రామ్ తో కలిసి 4కోట్ల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్ లైన్లు, సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించి సర్కిల్ పరిధిలోని షాహినగర్, ఉస్మాన్ నగర్, నబిల్ కాలనీ, కొత్తపేట్, ఎర్రకుంట తదితర ప్రాంతాలలో గల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి సర్కిల్ పరిధిలోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సర్కిల్ పరిధిలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, దశలవారీగా అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, డ్రైనేజీ, రోడ్లు వేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలవకుండా మజీద్ లు, ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో(ఎస్ఈడబ్ల్యూ ఎమ్)డిఈ ఇస్రత్ ఆయేషా, ఎస్ఈ క్రిష్టప్ప, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోయిన్ బాబా, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, ఫీల్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# మొక్కజొన్న బకాయిలకై నిధుల విడుదల హర్షణీయం

## – మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్



కేశంపేట, మేజర్‌న్యూస్ (మార్చి06): రాష్ట్రంలో రైతుల నుంచి మార్క్‌ఫెడ్, సింగిల్‌విండోల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న పంట బకాయిలు చెల్లించేందుకు నిధులు విడుదల చేయడంపై కేశంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కేశంపేట మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. రైతులు దళారీలతో నష్టపోకుండా ప్రభుత్వమే నేరుగా వరి, మొక్కజొన్న పంటలను కొనుగోలు చేసి సరైన గిట్టుబాటు ధరను కల్పించిందని, దీని వల్ల రైతులకు ఆర్థికంగా లభాం చేకూరిందని వీరేష్ తెలిపారు. రాష్ట్రంలో మొక్కజొన్న రైతుల నుంచి సేకరించిన ధాన్యం బకాయిలు చెల్లించేందుకు 171 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని, మరో మూడు, నాలుగు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయని వీరేష్ తెలిపారు. మొక్కజొన్న బకాయిలను చెల్లించేందుకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం, సంభంధిత అధికారులతో మాట్లాడి నిధులు విడుదల చేయించడంపై నాయకులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మొక్కజొన్న పంట డబ్బులు చెల్లించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంపై మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నాగేశ్వర్, నరేందర్‌రెడ్డి, నాయకులు కరుణాకర్‌రెడ్డి, రావుల పెంటయ్య, పర్వతాలు, మనోహర్‌గౌడ్, హరీష్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలి

## సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు సౌడపు శేఖర్ గౌడ్

కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 06): ప్రభుత్వ పాఠ శాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు సౌడపు శేఖర్ గౌడ్ అన్నారు. మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన యువకులు తల్లోజు నరేష్ చారీ, తాళ్ల మహేందర్‌లు పాఠశాలలో కలర్ ప్రింటర్ కొరకు13 వేల రూపాయలను శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్‌కు వార్డు సభ్యులు సౌడపు శేఖర్ గౌడ్ చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలోని యువత పాఠశాలలోని మౌళికవసతులకు సహాయ సహాకారాలు అందించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బొక్క దీక్షిత్‌రెడ్డి, ఎండి అంజద్, యూత్ నాయకులు బొక్క రాజశేఖర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

▶▶ మీ పిల్లల భవిష్యత్తు–మీ చేతిలోనే ▶▶ తల్లిదండ్రులారా ఆలోచించండి ▶▶ ఈగల్ సెల్ ఎస్పీ రఘువీర్





పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 06)ః మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఈగల్ సెల్ ఎస్పీ రఘువీర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మన్నెగూడ, మిర్జాపూర్,చెన్గోముల్, పూడూర్ గ్రామాలలో పిల్లల భద్రత,డ్రగ్స్ కు అడ్డుకట్ట వేయాలని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన డ్రగ్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు చైతన్యం కావాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.పాఠశాల, కళాశాల దశ నుంచి విద్యార్థులు క్రమశిక్షణ, గురువులను,పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని అన్నారు.యువత గంజాయి డ్రగ్ లాంటి మత్తు ప్రభావాలకు లోను కావద్దని అన్నారు.నేడు చిన్న చిన్న తప్పులే అవి రేపు క్షమించరాని పెద్ద నేరాలు అవుతాయని ఉపోద్ఘాటించారు. ఉపాధ్యాయుల చేతిలో బెత్తంకు పని లేకపోతే పోలీసుల లాఠీకి పని కలుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు శిక్షించకపోతే పెద్దయ్యాక పోలీసులు న్యాయస్థానాలు శిక్షిస్తాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు నిత్యం తమ పిల్లలు ఏం చేస్తున్నారు గమనించాలని సూచించారు. విద్యార్థులను దారిలో పెట్టి దేశ అభివృద్ధిలో పాలుపంచుకునేలా తయారు చేయాలని ఉపాధ్యాయులను కోరారు.గంజాయి డ్రగ్ లాంటి మాదకద్రవ్యాలు విక్రయించిన లేదా కొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్ కాలేజీలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరక్షన్ తమన్న అజీమ్ పటేల్,తాసిల్దార్ విజయ్ కుమార్,ఎంపీడీవో పాండు, ఎంఈఓ సాయి రెడ్డి,సిఐ రవీందర్,ఎస్సై భరత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు మాణిక్యం,పరశురాములు, విస్డం స్కూల్ కరస్పాండెంట్ గౌస్ పటేల్,సర్పంచులు దయాకర్,శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ సాయిలు నాయకులు పాపిరెడ్డి దయానంద్,యూత్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ ప్రధానోపాధ్యాయులు హనుమంత్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

★ యాంటీ నార్కోటిక్స్ ఏసిపి రమేష్ కుమార్



చౌడాపూర్, మేజర్ న్యూస్ (మార్చ్ 06)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఖీఉ ఔంః ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని కులకచర్ల,చౌడాపూర్ ఉమ్మడి మండలాల ఎస్సై రమేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినటువంటి యాంటీ నార్కోటిక్స్ ఎసిపి రమేష్ కుమార్ మాట్లాడుతూ... సమాజానికి పట్టిన చీడపురుగు లాంటి డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతో ఉందంటూ,డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతో పాటు పాఠశాలలో కళాశాలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. గ్రామ ప్రజలు, విద్యార్థులు, యువకులు డ్రగ్స్ రహిత సమాజమును నిర్మించడానికి తమ బాధ్యతగా భావించి మత్తు పదార్థాల బారిన పడకుండా యువతను బంగారు భవిష్యత్తులో నడిచే విధంగా సూచించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీవో సోమలింగం, మెడికల్ ఆఫీసర్ కిరణ్,చౌడాపూర్ గ్రామ సర్పంచ్ నవీన్,మందిపాల్ సర్పంచ్ నాగరాజ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,మండల యువ నాయకులు బందయ్య,గోపాల్,శ్రీనివాస్,రాజు ఉపసర్పంచ్ రాజు,వార్డు మెంబర్లు,ఉపాధ్యాయ బృందం ,గ్రామ ప్రజలు,యువకులు,విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు

▶▶ సమాజ నిర్మాణంలో యువత కీలకం ▶▶ తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 06)ః యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా నేటి సమాజానికి మారుగా దర్శకులు కావాలని తాండూర్ డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య సూచనలు చేశారు శుక్రవారం కరన్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై వినోద్ రాథోడ్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తాండూర్ డిఎస్పి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, వాటికి బానిస కావొద్దని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు పిల్లలను మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని, పిల్లల్లో వచ్చే మానసిక మార్పులను గమనించి కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలను అక్రమ రవాణా చేసే వ్యక్తులు చట్ట ప్రకారం కఠిన చర్యలకు గురవుతారని అన్నారు.ఇప్పటికే మాదక ద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకున్న వారిని చూసి యువత గుణపాఠం నేర్చుకోవాలని సూచించారు. ఒత్తిడిలో ఉన్న వారే మాదక ద్రవ్యాలకు బానిసలయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి వారిని ప్రత్యామ్నాయ పద్ధతుల వైపు మళించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సృజనమహేష్, తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జె.నాగప్ప, బిజెపి ఉపాధ్యక్షులు పటేల్ సాయి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి రాసునం మహేందర్ రెడ్డి, రాసునం మల్ రెడ్డి రామచంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ ఇంద్రజ, వార్డు సభ్యులు శోభారాణి, శ్రీనివాస్, ఎస్ఐ వినోద్ రాథోడ్, ఎక్సైజ్ సీఐ రాణి, ఎస్ఐ వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు గెలుపొందిన విజేతలకు నగదు పురస్కారం అందించారు కొత్తలాపూర్ వాలీబాల్ విన్నర్ టీం, జినుగుర్తి రన్నర్ టీములకు నగదు పురస్కారం, ప్రోత్సాహక బహుమతి అందించారు.

# క్రైస్తవ స్మృతి వనం నూతన కమిటీ ఎన్నిక



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (మార్చి 06)ః క్రైస్తవ స్మృతివనం నూతన కమిటీని శుక్రవారం ఎకగ్రీవంగా ఎన్నుకోని ఈ మేరకు అభివృదికై పలు తీర్మాణాలు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఘట్ కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ మాధారం పరిధిలోని క్రైస్తవ స్మృతి వనం కమిటీగా గతంలో బాధ్యతలు నిర్వహించిన కమిటీ సభ్యుల కాల పరిమితి ముగిసినప్పటికి నూతనంగా కమిటీ ఏర్పాటు చేయడానికి ముందుకు రాకపోవడంతో, ఇట్టి విషయాన్ని క్రైస్తవులు కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్ళగా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సాయిరాం, కావ్య, ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, సర్కిల్ అధికారి నాగేశ్వర్ రావులతో పాటు క్రైస్తవ పెద్దలు పంచనామ నిర్వహించి, నూతనంగా ఎన్నికైన సభ్యులు జాన్ మార్క్ భూపతి, ఈ. మార్టిన్, సునీల్ కుమార్, వి. శ్రీనివాస్, డి. పుల్లయ్యలకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు పలు తీర్మాణాలు చేశారు. పార్థివ దేహం ఏ చర్చిల నుండి వచ్చి చర్చి లేటర్, ఆధార్ కార్డు కమిటీ సభ్యులకు ఇవ్వాలని, నూతనంగా బ్యాంక్ అకౌంట్ తీయాలని, ఘట్కేసర్ ఉమ్మడి మండలంలోని పాస్టర్లు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడానికి, ప్రతి చర్చిలో నూతనంగా సభ్యుల ఎన్నికలు చేయాలని, స్మృతి వనంలో స్నానాల గదులు, రోడ్లు, విద్యుత్ స్థంభాలు, సిసి కెమరాలు, తవ్వకాల ధరల నిర్ణయం, శుభ్రంగా ఉంచడంపై తీర్మాణాలు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు నూతన కమిటీ ఏర్పాటు చేసిన అధికారులకు, నాయకులకు, క్రైస్తవులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యం : ఈగల్ టీం డి.ఎస్.పి హరిశ్చంద్రా రెడ్డి



బషీరాబాద్ మేజర్ న్యూస్ మార్చ్ 06): శుక్రవారం నాడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన “ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక” 99 రోజుల కార్యక్రమంలో భాగంగా “పిల్లల భద్రత ? డ్రగ్స్‌కు అడ్డుకట్ట” అనే థీమ్ పై బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని. మైల్వార్, ఎక్మై, నవల్గ మరియు బషీరాబాద్ గ్రామాలలో విద్యార్థులను, యువతను లక్ష్యంగా చేసుకొని అవగాహన సదస్సులు నిర్వహించారు. సందర్భంగా ఈగల్ టీం డి.ఎస్.పి హరిచంద్ర రెడ్డి, మాట్లాడుతూవిద్యార్థులు, యువత ,ప్రవర్తనలో మార్పుకుటుంబ సభ్యుల నుండి దూరంచదువులో క్షీణతరాత్రి ఆలస్యంగా ఇంటికి రావడంగోర్లు లేదా పెదవులు కాలిపోయినట్లు కనిపించడం ఆదర్శంగా ఉండండి:తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉదాహరణగా ఉండాలి. మీరే సిగరెట్లు, మద్యం లేదా డ్రగ్స్ వంటి వాటిని ఉపయోగిస్తే మీ పిల్లలు మిమ్మల్ని చూసి నేర్చుకుంటారు. కాబట్టి, తల్లిదండ్రులు ఈ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.డ్రగ్స్ తీసుకోవద్దు’ అని చెప్పడం వల్ల సమస్య పరిష్కారం కాదు. డ్రగ్స్ వారి చదువులు, కెరీర్, చర్మం, మనస్సు, శరీరంపై ఎలా చెడు ప్రభావాన్ని చూపుతాయో పిల్లలకు ఎందుకంటే దీర్ఘకాలంలో ఈ చెడు అలవాట్లు వారి జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తాయి.చాలా సార్లు పిల్లలు తమ స్నేహితులు డ్రగ్స్ తీసుకుంటున్నారనే కారణంతోనే వాటిని తీసుకోవడం ప్రారంభిస్తారు. కాబట్టి, ఇలాంటి చెడు అలవాటు ఉన్న వారికి దూరంగా ఉండాలని పిల్లలకు ఆప్యాయంగా వివరించారు.యువత విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉంటూ, తమ తోటి విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, డ్రగ్స్ కి అలవాటు పడిన లేదా రవాణా చేస్తున్న వారి గురించి 1908 కి ఫోన్ చేసి సమాచారం అందించండి, చట్ట వ్యతిరేక కార్యకపాలు నిర్వహించిన వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుని, సమాచారం ఇచ్చిన వారికి తగిన రివార్డ్ మరియు గుర్తింపు పత్రం అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, బషీరాబాద్ ఎస్సై నుమాన్ అలీ, తాసిల్దార్ షాహిదా బేగం, ఎక్సైజ్ ఎస్సై రవి కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయిని నాగరాజ్ , బషీరాబాద్, ఎంపిడిఓ సంపత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకుందాం...

## ఎలికట్ట గ్రామ సర్పంచ్ నవకిరణి నరసింహా...



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్(మార్చి 06): గ్రామాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసుకుందామని ఎలికట్ట గ్రామ సర్పంచ్ నవకిరణి నర్సింహా ముదిరాజ్ అన్నారు. శుక్రవారం గ్రామంలోని 8వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా వార్డులో సీసీ రోడ్డ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం నవకిరణి మాట్లాడుతూ విడతల వారిగా అన్ని వార్డులో సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు వంటి మౌళిక వసతులను కల్పించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులందరికి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అందరి సహకారంతో గ్రామంలో పరిశుభ్రతను, పచ్చధనాన్ని పెంపొందిస్తామని వివరించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అభినవ్, మాజీ ఎంపిటీసీ కావలి శ్రీశైలం, గ్రామ పంచాయతీ సెక్రెటరీ తేజస్విని, వార్డు సభ్యులు గడ్డమీది శ్రీను, సులోచన, కళమ్మ, అరుణమ్మ, గోనెల రాము, గుల్లె ప్రమీల, మహిళా సంఘం నాయకురాలు సుమిత్ర, గ్రామస్థులు ఆర్ల యాదయ్య, చంద్రయ్య, భీమయ్య, బాలరత్నం, గుల్లే కృష్ణయ్య, రాములు, యూసుఫ్, లింగంగౌడ్, అంజయ్య, నయాదయ్య, నర్సింలు, బోనయ్య, నరేష్, కార్తిక్‌రెడ్డి, నర్సింహా, అమర్నాథ్‌రెడ్డి, సీమ లింగం, విశాల్‌రెడ్డి, సాయి, నవీన్, ఖదీర్, బాలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికను పకడ్బందీగా నిర్వహించాలి

## – ఎంపీడీవో హిమాబిందు, తహసీల్దార్ కృష్ణయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి06): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో హిమాబిందు, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని సర్పంచులకు అవగాహన నిర్వహించారు. అనంతరం సర్పంచులను సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు, వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. 99రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలందరిని భాగస్వాములు చేయాలని సూచించారు. భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో పురన్‌దాస్, ఎంపీవో విఠలేశ్వర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు లొంక శ్రీనివాస్, సర్పంచులు రాంచంద్రయ్యగౌడ్, కౌలంపేట భాగ్యశేఖర్‌గౌడ్, నక్క బుచ్చిరెడ్డి, గౌడిచర్ల శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, అనురాధఆశోక్, జుట్టు రామస్వామి, పద్మకృష్ణగౌడ్, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

# ఉమ్మడి మండ లాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పరీక్షా ప్యాడ్ల పంపిణీ

## - ప్రముఖ పారిశ్రామిక వేత్త కే కే కృష్ణ




జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:6): కోందుర్గు, చౌదరి గూడెం మండ లాల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పరీక్షా ప్యాడ్లను శుక్రవారము నాడు ప్రముఖ పారిశ్రామిక వేత్త కే కే కృష్ణ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు అన్ని పరీక్షలను ధైర్యంగా ఏకాగ్రతతో వ్రాయాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు మీమీ జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశం అని ఆయన అన్నారు. మీరు కష్టపడి చదివి మంచి నైపుణ్యంతో మంచి ఫలితాలు సాధించాలని కే కే కృష్ణ పిలుపునిచ్చారు. ఈ పరిక్షసమయములో అవసరమయ్యే ప్యాడ్లు విద్యార్థులకు ఉపయోగపడతాయని నేను బావించి ప్యాడ్ లను పంపిణీ చేస్తున్నానని తెలిపారు. విద్యార్థులందరూ ఏకాగ్రతతో, క్రమ శిక్ష ణతో లక్ష్య సాధన కోసం కృషి తో చదవాలని ఆయన కోరారు. మీ రు బావి షతులో ఉన్నత స్థానాలకు చేరాలని నా ఆకాంక్ష అని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో కోందుర్గు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కోందుర్గ్ ఉన్నత పాఠ శాల, కే జి వి పి కొందూర్గు, ముట్ పూర్ ఉన్నత పాఠశాల, చౌదరి గూడెం కే జి వి పి, చౌదరి గూడెం ఉన్నత పాఠశాల, ఇంద్రా నగర్ ఉన్నత పాఠశాల, ఎదిర ఉన్నత పాఠశాల, పెద్ద ఎలికి చర్ల ఉన్నత పాఠశాల లో నీ ఉపా ధ్యాయులు, స్థానిక నాయకులు, తూముపల్లి సర్పంచ్ బోయ రామ చం ద్రయ్య, పిర్జా పూర సర్పంచ్ నర్సింహులు, అక్రమ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోతురాజు లింగాన్ని నేలమట్టం చేసిన ముష్కరలపై చర్యలు తీసుకోవాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్
- పోతురాజు లింగాన్ని గ్రామస్తులతో కలిసి పూజలు నిర్వహించిన అందెల



కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 06): పోతురాజు లింగాన్ని నేలమట్టం చేసి గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. కందుకూరు మండలం బైరాగిగూడ గ్రామంలోఅనేక సంవత్సరాలుగా బోనాల పండుగ సందర్భంగా పూజలు అందుకుంటున్న పురాతన పోతురాజు లింగాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేయడంతో పాటు నేలమట్టం చేసి అక్రమ త వ్వకాలు చేపట్టిన సంఘటన కలకలం రేగింది. గ్రామస్తులు ఆవేదన చెంది తిరిగి పునర్నిర్మాణం చేపట్టడానికి పూనుకుని శుక్రవారం అందెల శ్రీరాములు యాదవ్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. గ్రామ పెద్దలతో కలిసి హిందు బందువులు పోతురాజు లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అందెల మాట్లాడుతూ...హిందువుల ఆరాధ్యదేవతలపై దాడులు చేయడం, ఆలయాలపై దుష్ప్రవర్తనలు చేయడం ఆందోళన కలిగిస్తుందన్నారు. పోతురాజు లింగాన్ని ధ్వంసం చేసి గుప్తనిధుల కోసం తవ్వకాలు చేయడం అత్యంత దారుణమైన చర్య అని ఖండించారు. అటువంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని,చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హిందువుల విశ్వాసాలను సంప్రదాయాలను ఎవరు అవమానించిన ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. బైరాగిగూడలో పోతురాజు లింగానికి యథావిధిగా గ్రామస్తులు పూజలు చేసుకునేలా రక్షణ కల్పించాలని సీఐ వెంకటేశ్వర్లును కోరారు. ఆలయ నిర్మాణంకై తనవంతు సహకారం అందిస్తానని శ్రీరాములు హామి ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్స కృష్ణ గౌడ్, నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, ఉపసర్పంచ్ ఎలిమినేటి సంజీవ, వార్డు సభ్యులు భగవంత్, మంజుల,నగేష్, లత జంగయ్య, వినోద,దేవేందర్ గౌడ్,కిరణ్, ఏ.దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ పల్స వెంకటేష్ గౌడ్, మండల కార్యదర్శి పండల సత్యనారాయణ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు పల్స శివప్రసాద్ గౌడ్,నరేందర్,సురేందర్,అంజయ్య,మైసయ్య, శ్రీకాంత్, జంగయ్య,రవీందర్,బీజేపీ సీనియర్ నాయకులు సాధ మల్లారెడ్డి, గంగాపురం అమరేందర్‌రెడ్డి,ఆనేగౌని అశోక్ గౌడ్,జగదీశ్వర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి గౌర ప్రభాకర్, కందుకూరు మండల సర్పంచ్, తుక్కుగూడ మాజీ కౌన్సిలర్లు, బండంగ్ పేట్, మీర్‌పేట్ డివిజన్ల నాయకులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

## – చేవెళ్ల అడిషనల్ జిల్లా జడ్జీ బృంగి శ్రీనివాసులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి06): మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చేవెళ్ల అడిషనల్ జిల్లా జడ్జీ బృంగి శ్రీనివాసులు అన్నారు. 113వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా జడ్జీ శ్రీనివాసులు మాట్లాడుతూ.... మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. సూపరిండెంటెంట్ ఇందిరా మాట్లాడుతూ.... మహిళలు విద్య,వైద్య, రాజకీయ, క్రీడల్లో, అంతరిక్షం వరకు పురుషులతో సమానంగా పనిచేస్తున్నారన్నారు. ఆడపిల్లలకు విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు సరైన సహకారం అందిస్తే మహిళలు మరింత ముందుకు వెళ్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, ముకురం నర్సింలు, జనరల్ సెక్రటరి మహేష్‌గౌడ్,సూపరిండెంటెంట్ క్రిష్ణవేణి, మహిళా న్యాయవాదులు మధురి, రోజారెడ్డి, స్వరూప, ప్రవీణ, పూజా, లోకేశ్వరి, మీనా, కోర్టు సిబ్బంది మధురి, కవిత, భావన, జ్యోతి, హరిత, ప్రశాంతి, అనసూయ, సరస్వతి ఉన్నారు.

# గిట్టుబాటు ధర కల్పించి.. రైతులను ఆదుకోవాలి

## ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 06) : గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన ఓ రైతు పండించిన టమాట పంటకు ధర లేకపోవడంతో పొలంలోనే వదిలేశాడు. దీంతో భాస్కర్ టమాట పంటను పరిశీలించి, రైతును వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. రైతు కష్టపడి పండించిన టమాట ధరకు గిట్టుబాటు ధర లేకపోవడంతో టమాటను తెంపకుండానే వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు గోగిరెడ్డి సుధాకర్ రెడ్డి, వస్పరి నర్సింహ, గోగిరెడ్డి ప్రేమలమ్మ, శ్రీకాంత్ రెడ్డి, ఆర్ల పర్వతాలు, జోగు వినోద్ తదితరులు ఉన్నారు.

# నేడు చింతకుంటపల్లిలో భూ రీసర్వేపై గ్రామ సభ

కేశంపేట, మేజర్‌న్యూస్ (మార్చి06): కేశంపేట మండలం చింతకుంటపల్లిలో శనివారం భూ రీసర్వేపై గ్రామ సభను నిర్వహించనున్నట్లు తాసీల్దార్ రాజేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టం, 1923 ప్రకారం సెక్షన్ 6 కింద రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే చేయుటకు నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ విషయమై గ్రామంలో 11 గంటలకు గ్రామసభను ఏర్పాటు చేశామని, కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రానున్నారని తెలిపారు. గ్రామసభకు ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు హాజరు కావాలని తాసీల్దార్ కోరారు.

# తోటి ఆర్టీసీ ఉద్యోగికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్ న్యూస్( మార్చి 06): ప్రమాదంలో మరణించిన ఆర్టీసీ డ్రైవర్‌కు తోటి ఉద్యోగులు ఆర్థిక సహాయం అందించారు. నేదునూరు గ్రామానికి చెందిన మహేశ్వరం డిఫోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ శివరాత్రి రోజు విధులు ముగించుకుని ఇంటికి వస్తుండగా బాచుపల్లి సమీపంలో ప్రమాదం చోటు చేసుకుని మరణించారు. బీద కుటుంబం అయిన డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవడానికి తోటి ఉద్యోగులు, మహేశ్వరం డిఫో జేఏసీ చైర్మన్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం 70 వేల రూపాయలు అందించగా శంకర్ నాయక్ తనవంతుగా 10 వేల రూపాయలు కలిపి 80 వేల రూపాయలు శ్రీనివాస్ కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకుంటాం

## వికారాబాద్‌జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 06)ః ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ లు వినయ్ కుమార్ రెడ్డి, సృజన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని ఆయన. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ.. రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్షం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకుప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్




కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 4 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. అనంతగిరి ఈకో పార్క్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. జిల్లాలోని 106 గురుకుల పాఠశాలలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన భోజనాన్ని అందించే దిశగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటా

▶▶ కలిసి న్యాయ పోరాటం చేద్దాం ▶▶ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (మార్చి 06)ః కాంగ్రెస్ ప్రభుత్వం పరిగి మండలం కాడ్లాపూర్, రాపోలు గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం 1200 వందల ఎకరాల భూమి కోల్పోతున్న రైతులు ఆవేదన చెందుతున్నారని రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడకుండా ఉండడని అండగా నేనున్నానంటూ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాడ్లాపూర్, రాపోలు గ్రామంలో పర్యటించి భూములు కోల్పోతున్న రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులకు రైతు బంధు వేసే ఆలోచన లేదు కానీ, రైతుల భూములను దోచుకునే ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉందని ఆరోపించారు. కాడ్లపూర్ , రాపోలు రైతులకు అండగా ఉంటనని ధైర్యం చెప్పారు. ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయ పోరాటం



చేస్తామన్నారు. రైతులు ఎవరు అధైర్య పడొద్దు అని ప్రభుత్వంలో కోట్లడటానికి సిద్ధంగా ఉన్నన్నానీ తెలిపారు. పేదల ఇల్లమీదికి బుల్లోజర్లు ,రైతుల భూములను దోచుకోవడం తప్ప ,, రైతులకు , ప్రజలకు మంచి చేద్దాం అనే ఆలోచల ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగ్గిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 6): ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్‌ల ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రత, పారిశుధ్యం, సంస్థాగత నిర్వాహణ, రికార్డుల యాజమాన్యం, పరిపాలన దక్షత లాంటి లక్ష్యంతో ఆదేశించిన 99 రోజుల కార్యాచరణ అభినందనీయం అన్నారు. న్యాక్, వివిధ అకాడమిక్ రికార్డులను పూర్తి చేయడం, వివిధ కార్యాలయాల రికార్డులను పూర్తి చేయడం, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయడం, పారిశుధ్యం, పంబ్లింగ్, పెయింటింగ్, ఇతర అసంపూర్ణ నిర్మాణ సంబంధ పనులు విద్యుత్, ఇంటర్నెట్, కంప్యూటర్స్, ప్రింటర్స్, ప్రయోగ పరికరాల మరమ్మత్తులు లాంటి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు చక్కని వేదిక అన్నారు. ఇలాంటి లక్ష్య ఆధారిత కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాల అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు కలిసి ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఫియాఖానమ్, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ టి.రాంబాబు, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఇ.సోమ్లా, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలి : ఏనుగు సుదర్శన్ రెడ్డి

★ మూడుచింతలపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



శామిర్ పేట,మేజర్ న్యూస్ (మార్చి 06)ః మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మూడు చింతలపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ నూతన చైర్మన్ జాము రవి మరియు స్థానిక కౌన్సిలర్లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కప్పట్ల నరేందర్ గౌడ్, ఎక్స్ కౌన్సిలర్ అభ్యర్థి నర్సింలు, జాం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వేదికపై మహిళల ప్రతిభ జయకేతనం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 06)ః విద్య, సాంకేతికం, వ్యాపారం సహా అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను చాటుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని జపాన్‌కు చెందిన ఎల్ఎస్ పార్ట్నర్స్ సంస్థ సీఈఓ సయూరి మత్సునో పేర్కొన్నారు. మహిళల సాధనలు యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని ఆమె అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఘణపూర్ పరిధిలోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జపాన్‌కు చెందిన ఎల్ఎస్ పార్ట్నర్స్ సంస్థ సీఈఓ సయూరి మత్సునో మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తూ సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నారని తెలిపారు. కేపీఆర్ఐటి ఎడ్యుకేషన్ సొసైటీ స్ట్రాటజీ డైరెక్టర్ కొమ్మూరి దివ్య శ్రీ మాట్లాడుతూ... మహిళల ఆలోచనా విధానంలో మరింత మార్పు



రావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థినులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. వి–హబ్ సోషల్ ఇంపాక్ట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ అసోసియేట్ డైరెక్టర్ ఉహా సజ్జా మాట్లాడుతూ... యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలు పెంపొందించుకోవాలని, మహిళలకు వ్యాపారాభివృద్ధిలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. అనంతరం ఉత్తమ విద్యార్థినులు, అధ్యాపకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేపీఆర్ఐటి ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ్ కాశ్యప్, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస రెడ్డి, కార్పొరేట్ రిలేషన్స్ డీన్ అనీష్ శ్రీవాస్తవ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం

## ఈగల్ ఫోర్స్ తెలంగాణ సిఐ శ్రీనివాసరావు

ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 06)ః డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి దేయమని ఈగల్ ఫోర్స్ తెలంగాణ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక,పిల్లల భద్రత-డ్రగ్స్కు అడ్డుకట్ట,'డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి దేయం'అనే అంశంపై ఈగల్ ఫోర్స్ తెలంగాణ నుండి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, దారూర్ సర్కిల్ఇన్స్పెక్టర్ రఘు రామ్,సబ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ గార్ల ఆధ్వర్యంలో మండల పరిదిలోని దారుర్,నాగసముందర్,కేరెల్లి, నాగారం గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాములు,ఎంఈఓ చెన్నయ్య,మండల వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమమే ధ్యేయం

## జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



జిల్లా కలెక్టరేట్‌లో మెగా వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్‌బాబు



వైద్య శిభిరంలో బీపీ చెక్ చేసుకుంటన్న మంత్రి శ్రీధర్‌బాబు

రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (మార్చి 06) : మహిళల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ కలెక్టరేట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో మెగా మహిళ ఆరోగ్య శిభిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూత గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న డ్వాక్రా మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిభిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేవలం మహజళలే కాకుండా.. చిన్నారుల ఆరోగ్యంపై సర్కార్ ప్రత్యేక శ్రద్ద వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాల్లో విద్యార్థులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ డెర్మటాలజీ, ఆప్తాల్మాలజీ ఇఎన్టి మరియు డెంటల్ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యం మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి గారు పర్యవేక్షించారు కలెక్టరేట్ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా మమోగ్రామ్ అల్ట్రాసౌండ్ మరియు పాప్ స్మియర్ పరీక్షలను కూడా నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరం ద్వారా వివిధ విభాగాలలో జనరల్ మెడిసిన్ 216మంది, ఈఎన్టీ 112, గైనకాలజీ 123 , ఆప్తమాలజీ 124, డెంటల్ 113 , ఆర్థోపెడిక్ 103, డెర్మటాలజి 111, మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అవసరమైన వైద్యసేవలు పొందారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారులు వైద్య సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతికి 99 రోజుల యాక్షన్ ప్లాన్

- గ్రావజ్మీనికి కావలసిన ప్రణాళికలపై చర్చ
- గ్రామ సర్పంచ్ జె.సుజన మహేష్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 06)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ. ఇందుకోసం 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని ఇందులో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సర్పంచ్. సుజానా మహేష్ పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి పక్రోజి ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ అధ్యక్షతనలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వ పాలన కార్యక్రమాలు ఇప్పించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పల్లెల రూపురేఖలు మార్చే దిశగా ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదలే లక్ష్యంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు .ప్రజా సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థంగా అందించడం వంటి లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామ పంచాయతీ నుంచి పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భవన నిర్మాణాలు, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితరలు అంశాలు ఇందులో ఉన్నాయి. అయితే ఈ యాక్షన్ ప్లాన్ ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇంద్రజ, వార్డు సభ్యులు శోభ రాణి, జయశ్రీ కమలమ్మ, శ్రీనివాస్, రాములు పత్తి రాములు, జె నాగప్ప, జగన్మోహన్ రెడ్డి రామచంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, మాలరెడ్డి, జె.మహేష్. పంచాయతీ కార్యదర్శి ఫక్రోజి గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారి లేక యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

## చేతులెత్తేసిన డిప్యూటీ కమిషనర్..?



మేడ్చల్, మేజర్ న్యూస్,( మార్చి 06)ః మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి డివిజన్‌లో టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడంతో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడంతో అనుమతులకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జీ ప్లస్ టూ అనుమతులు తీసుకొని ఐదు, ఆరు అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు తెలిపారు. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకుని అక్రమార్కులు నిబంధనలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ విషయంపై స్థానికులు నేరుగా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరగాల్సిన భవన నిర్మాణాలు అనుమతులు పొందిన విధానానికి భిన్నంగా జరుగుతున్నాయని, అనుమతి పత్రాల్లో ఒకలా ఉండగా నిర్మాణాలు మరోలా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రావలసిన ఆదాయం కూడా భారీగా నష్టపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పూర్తి స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారి లేక ఇబ్బందులు: డిప్యూటీ కమిషనర్ సుదాంషు



గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు తమ దృష్టికి వచ్చినట్లు డిప్యూటీ కమిషనర్ సుదాంషు తెలిపారు. మేడ్చల్ సర్కిల్ పరిధిలో గత కొంతకాలంగా పూర్తి స్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారి, సిబ్బంది లేకపోవడంతో తగిన చర్యలు తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ కారణంగా అక్రమ నిర్మాణాలను పూర్తి స్థాయిలో అరికట్టలేకపోతున్నామని ఆయన తెలిపారు. సమస్యను దృష్టిలో ఉంచుకొని టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# నేడు శ్రీ అభయాంజనేయస్వామి జాతర



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 6): కొడంగల్ మండలంలోని సంగాయిపల్లి గ్రామంలో స్వయంభూ శ్రీ అభయాంజనేయ స్వామి జాతర ఉత్సవాలను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం అర్చకులు విజయకృష్ణ, సభాపతి రాఘవేంద్ర శర్మల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, సింధూర లేపనం, పుష్పార్చన అలంకరణ, నైవేధ్యం, మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ, స్వామివారి పల్లకీ సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండో రోజు ఆదివారం పెరుగు బసంతం, దీపోత్సవము, భజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాల్లో ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

# మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

▶▶ విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు ▶▶ యాంటీ నార్కోటిక్స్ ఏసీపీ రమేష్ కుమార్, ఎస్ఐ రమేష్






కుల్కచర్ల, మేజర్ న్యూస్ (మార్చి 06): మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు అందరూ కృషి చేయాలని యాంటీ నార్కోటిక్స్ ఏసీపీ రమేష్ కుమార్ అన్నారు. జాతీయ మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలపై, చట్టపరమైన చర్యలు గురించి కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కూమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ బాలుర పాఠశాలలో, బండవెల్కిచర్ల గిరిజన సంక్షేమ శాఖ ఇంటర్మీడియట్ కళాశాలలో, ముజాహిద్ పూర్ లో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, చౌడాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు,ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాయాంటీ నార్కోటిక్స్ ఏసీపీ రమేష్ కుమార్ మాట్లాడుతూ... గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల,చౌడాపూర్ తహసీల్దార్లు మనోహర్ చక్రవర్తి, వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ లు రామకృష్ణ నాయక్, సోమలింగం, ఫారెస్ట్ సెక్షన్ అధికారి పెర్తా నాయక్, డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్, కుల్కచర్ల, ముజాహిద్ పూర్, బండవెల్కిచర్ల, చౌడాపూర్ గ్రామాల సర్పంచులు వార్వాల అంజిలయ్య, చంద్రభూపాల్, మడుగు శ్రీనయ్య, నవీన్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఆయా పాఠశాలలు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : ఈగల్ టీం డైరెక్టర్ సందీప్ శాండిల్యా






పరిగి మేజర్ న్యూస్ (మార్చి 06): డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని తెలంగాణ ఈగల్ టీం డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ 'పిల్లల భద్రత – డ్రగ్స్ కు అడ్డుకట్ట' పై పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదారం గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.... డ్రగ్స్ అనే మహమ్మారి పట్ల యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. మొదట సరదాగా ప్రారంభమయ్యే చిన్న చిన్న అలవాట్లు కాలక్రమేణా ప్రాణాంతకమైన వ్యసనాలుగా మారి, వ్యక్తిగత జీవితంతో పాటు సమాజాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా పసిపిల్లలను డ్రగ్స్ ఊబిలోకి దించడం అనేది క్షమించరాని నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ అలవాట్లను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ.... డ్రగ్స్ అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదని, ఇది ఒక 'ఆర్గనైజ్డ్ క్రైమ్' (వ్యవస్థీకృత నేరం) అని అభివర్ణించారు. మన రాష్ట్ర అభివృద్ధిని, దేశ భవిష్యత్తును దెబ్బతీయడానికి శత్రువుల చేతిలో డ్రగ్స్ ఒక మారణాయుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో డ్రగ్స్ సరఫరా లేదా వాడకం గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.అదేవిధంగా, విద్యార్థుల భద్రతపై దృష్టి సారిస్తూ వారికి 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే తమకు ఎదురయ్యే అసౌకర్యాలను గుర్తించి, ధైర్యంగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలే తప్ప పక్కదారి పట్టకూడదని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు ఆర్థిక నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం అదనపు ఎస్పీ కృష్ణ మూర్తి, జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులు, ఈగిల్ టీం సిబ్బంది, మాదారం గ్రామం సర్పంచ్ బోయిని రాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువజన సంఘాలు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ప్రతిభకు వేదికగా ఆటలపోటీలు

★ టీఎన్జీవో కేంద్ర సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 06): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీవో) కేంద్ర సంఘం ఆధ్వర్యంలో మహిళల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించిన ఆటపోటీలు శుక్రవారం ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నుండి మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జిల్లాకు చెందిన మహిళా ఉద్యోగులు నజీమా, సత్యజ్యోతి, అరుణ తదితరులు ఆటపోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్, ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బి. రవి ప్రకాష్ మహిళా ఉద్యోగులను అభినందించారు. మహిళల ప్రతిభను ప్రోత్సహించేందుకు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులతో కలిసి వారికి ప్రోత్సాహం అందించారు.

# డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 06): వికారాబాద్ పట్టణ పరిధి గంగారంలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యర్థాల నిర్వహణ విధానం, శుభ్రత, వ్యర్థాల వర్గీకరణ మరియు పారిశుధ్య చర్యలపై అధికారులతో మాట్లాడారు.డంపింగ్ యార్డ్‌లో చెత్తను సక్రమంగా వర్గీకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పర్యావరణానికి హాని కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి రీసైక్లింగ్ చర్యలను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో శుభ్రతను కచ్చితంగా పాటించాలని, దుర్వాసన మరియు కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పట్టణం లో 28 వ వార్డ్ ను సందర్శించి వార్డ్ సమస్య ల పై ఆరా తీశారు. ప్రతి ఇంటికి వెహికిల్ తిరిగి 100% తడి, పొడి చెత్త సేకరణ జరగాలని, వెహికిల్ లో జియో ట్యాగింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ లు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఆర్అండ్‌బి రోడ్డు పక్కన ప్రకటన బోర్డులు..!

★ రోడ్డు డివైడర్ తొలగింపుపై కాసా గ్రాండ్ వెంచర్ యాజమాన్యంపై ఆరోపణలు




మేడ్చల్, మేజర్ న్యూస్, (మార్చి 06): పూడూర్ కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కాసా గ్రాండ్ వెంచర్ యాజమాన్యం అక్రమాలు రోజురోజుకు వెలుగులోకి వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంచర్ గేటుకు అడ్డుగా ఉన్నాయని చెబుతూ హరితహారం కింద నాటిన చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా నరికి వేయడమే కాకుండా, నరికిన చెట్లను కలప వ్యాపారులకు అమ్ముకున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా ఆర్అండ్‌బి రోడ్డుమధ్యలో ఉన్న డివైడర్‌ను కూడా ఎలాంటి అనుమతులు లేకుండా తొలగించారని గ్రామస్తులు తెలిపారు. దీనిపై ప్రశ్నించగా మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకున్నామని చెప్పి గ్రామస్తులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు పూడూరు చౌరస్తా నుంచి మునీరాబాద్ గ్రామం వరకు ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి అనుమతులు లేకుండా ప్రకటన బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇరుకుగా ఉన్న రోడ్డుపై ఈ బోర్డులు ఏర్పాటు చేయడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత పూడూర్ డివిజన్ అధికారులు, అటవీ శాఖ అధికారులు, ఆర్అండ్‌బి శాఖ అధికారులు స్పందించి వెంచర్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నోటీసులు జారీ చేస్తాం: ఆర్అండ్‌బి ఏఈ రంజిత్

పూడూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న కాసా గ్రాండ్ వెంచర్ రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను తొలగించడానికి, రోడ్డు పక్కన ప్రకటన బోర్డులు ఏర్పాటు చేయడానికి తమ శాఖ వద్ద ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ఆర్అండ్‌బి ఏఈ రంజిత్ తెలిపారు. డివైడర్ తొలగించిన అంశంపై వారికి నోటీసులు పంపిస్తామని, సరైన వివరణ ఇవ్వని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# చేతులు తడిపితే చాలు అనుమతులు అక్కర్లేదు

▶▶ అక్రమార్కులకు అండగా ఓ ప్రజాప్రతినిధి, టౌన్ ప్లానింగ్ అధికారి.? ▶▶ దర్గా ఖలీజ్ ఖాన్ ప్రధాన రహదారి ప్రక్కన 200 గజాల స్థలములో 6 అంతస్తుల అక్రమ నిర్మాణాము ... ▶▶ బిల్డర్లు చేపట్టిన నిర్మాణాలకు మాజీ ప్రజా ప్రతినిధి, టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సహకారం? ▶▶ చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్



గండిపేట్ మేజర్ న్యూస్ (మార్చ్06)రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్పూర్ డివిజన్ పరిధిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రధాన కూడలిలో నిర్మాణాలు కొనసాగుతుంటే వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయారని స్థానికులు బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. వీటి వెనుక ఓ ప్రజాప్రతినిధి, అధికారి ఉన్నట్లు వెల్లడించారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు అడిగినంత ముడుపులు ముట్టచెబితే చాలు ఎలాంటి నిబంధనలు అవసరం లేదని. ఇవ్వని వారిని మానసిక క్షోభకు గురి చేస్తారన్నారు . బిల్డర్లు చేపట్టిన నిర్మాణాలు సాఫీగా పూర్తవుతుండగా.. సామాన్యులా ఇల్లు కట్టుకుంటే మాత్రం సవాలక్ష నిబంధనలు అంటూ అడ్డు కుంటున్న పరిస్థితి నెలకొంది. కిస్మత్పూర్ పరిధిలోని ప్రధానంగా దర్గా ఖలీజ్ ఖాన్ ప్రధాన రహదారి పక్కన అనుమతులు లేకుండానే యదేచ్ఛగా అక్రమ నిర్మాణం కొనసాగిస్తున్నారని అన్నారు. 200 గజాలలో ఇలాంటి సెట్ బ్యాక్ లేకుండా సెల్లార్ తో పాటు జి '6 అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు కాసుల కక్కుర్తి స్థానికంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేలా ఉన్నాయని మండిపడు తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు కల్పించుకుని అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని కోరుతున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై అందినకాడికి దండుకుంటున్నారు. ఫలితంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలు కూల్చివేసేందుకు అధికారులు ఏవైనా చర్యలు తీసుకున్నా ప్రజాప్రతినిధులు ఏదో ఓ రకంగా అడ్డు తగులుతు అక్రమ నిర్మాణాలకు అండగా నిలబడుతున్నారని మండిపడుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అవినీతి కారణంగా అక్రమార్కులకు వరంలా మారిందన్నారు. అనుమతులు జారీ చేసేముందు స్థల పరిశీలన చేసి నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టేలా అధికారులు చూడాలి. కానీ ఈ ప్రాంతంలో అధికారులు నిర్మాణాలను పరిశీలించిన దాఖలాలు కూడా కనిపించవు అని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దర్గా ఖలీజ్ ఖాన్ ప్రాంతంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు లేనిపక్షంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు.

# కొందుర్గు అంగన్‌వాడీ కేంద్రంలో లీకైన గ్యాస్ సిలిండర్

▶▶ దాదాపు గంట పాటు చెలరేగిన మంటలు
▶▶ భయాందోళనలకు గురైన చిన్నారులు
▶▶ మంటలను ఆర్పిన యువకులు



కొందుర్గు, మేజర్‌న్యూస్(మార్చి 06): కొందుర్గు మండల కేంద్రంలోని 1వ అంగన్‌వాడి కేంద్రంలో గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో, దాదాపు ఒక గంట పాటు మంటలు చెలరేగాయి. చిన్నారి విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటు అంగన్వాడి కేంద్రం నుంచి బయటకు పరుగెత్తి తమ ప్రాణాలను నిలుపుకున్నారు. అంగన్వాడి కేంద్రం పక్కనే బాలుర ప్రాథమిక పాఠశాల ఉంది. దాని పక్కనే పెట్రోల్ బంక్ ఉంది. దాదాపు ఒక గంట పాటు సిలిండర్ నుంచి మంటలు చెలరేగినా, అది పేలక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని 1వ అంగన్‌వాడి కేంద్రంలో 18 మంది చిన్నారులు ఉన్నారు. శుక్రవారం ఉదయం వంట ప్రారంభించగానే పైప్ నుంచి మంటలు రావడంతో చిన్నారి విద్యార్థులను అంగన్వాడి కేంద్రం నుంచి బయటకు పంపారు. మంటలు చెలరేగిన విషయాన్ని తెలుసుకున్న పక్కనున్న పాఠశాల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో ఉన్న 73 మంది విద్యార్థులను కూడా పాఠశాల నుంచి బయటకు పంపించారు. మంటలను అర్పేందుకు మండల కేంద్రానికి చెందిన యువకులు, గ్రామస్థులు తీవ్ర ప్రయాత్నాలు చేశారు. గ్యాస్ సిలిండర్ నుంచి లీకేజీ ద్వారా వస్తున్న మంటలు అంతకంతకు పెరుగుతుండడంతో సిలిండర్ పేలుతుందని భయపడ్డారు. అంగన్‌వాడి కేంద్రానికి వెనుక వైపు నుంచి ఉన్న కిటికి ద్వారా పెద్ద కర్రతో సిలిండర్‌ను ఆఫ్ చేసేందుకు ప్రయత్నించిన వీలు కాలేదు. దీంతో పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలను తెచ్చినా అవి పనిచేయలేదు. కొంత మంది యువకులు ఒక సీకును తీసుకువచ్చి, కిటికి ద్వారా సిలిండర్‌ను బయటకు తెచ్చారు. సిలిండర్‌పై గోనే సంచులు వేసి మంటలను అర్పారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని మండల కేంద్ర వాసులు ఉపిరి పిల్చుకున్నారు. సంఘటన స్థలాన్ని పోలీసులు, ఎంఈవో గాయత్రిదేవి సందర్శించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో ఉన్న గ్యాస్ సిలిండర్లను పరిశీలించాలని మండల కేంద్రవాసులు కోరుతున్నారు.





## మండలంలో ప్రారంభమైన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

▶▶ ఈనెల 6 నుండి జూన్ 12 వరకు అన్ని ప్రభుత్వశాఖలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించాలి ▶▶ ఈనెల 15వరకు పంచాయతిరాజ్‌శాఖ కార్యక్రమాలు : కడ్తాల్ ఎంపిడిఓ సుజాతనాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 06): గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కడ్తాల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతిలలో 99 రోజుల పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కడ్తాల్ ఎంపిడిఓ సుజాతనాయక్ తెలిపారు. ఈనెల 6 నుండి జూన్ 12వ తేది వరకు కొనసాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ముందుగా శుక్రవారం నుండి ఈనెల 15 వరకు పంచాయతిరాజ్ శాఖకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె వివరించారు. అన్ని గ్రామపంచాయతిలలో చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా గ్రామపంచాయతిల అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలందరు కృషిచేయాలని ఎంపిడిఓ కోరారు. ఈమేరకు శుక్రవారం ఎంపిడిఓ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ వివరాలను వెల్లడించారు.

## ఉత్తరాస్‌పల్లి సబ్ స్టేషన్‌లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొందుర్గు, మేజర్‌న్యూస్(మార్చి 06): మండల పరిధిలోని ఉత్తరాస్‌పల్లి సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొందుర్గు ట్రాన్స్‌కో ఏఈ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని ఉత్తరాస్‌పల్లి, టేకులపల్లి, ముట్పూర్, రేగడిచిల్కమర్రి, మహాదేవ్‌పూర్, భైరంపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, ఆయా గ్రామాల ప్రజలు సహాకరించాలని ఏఈ కోరారు. సబ్ స్టేషన్‌లో మెంటనెన్స్ పనులు చేస్తున్నందు వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు.

## విద్యార్థులు పట్టుదలతో ముందుకు సాగి ఉత్తమ ఫలితాలు సాధించాలి

▶▶ దొడ్లపహాడ్‌లో పదవతరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేసిన సర్పంచ్ ఈదమయ్యగౌడ్, వార్డుసభ్యులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 06): పదవతరగతి ప్రతి విద్యార్థి భావి జీవితానికి మైలు రాయి వంటిదని దొడ్లపహాడ్ సర్పంచ్ ముచ్చర్ల ఈదమయ్యగౌడ్ అన్నారు. పరీక్షలంటే ఆందోళన, భయం వీడనాడి విద్యార్థులంతా పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు. మాడ్గుల మండలంలోని వివిధ ఉన్నతపాఠశాలల్లో పదవతరగతి చదువుతున్న దొడ్లపహాడ్ గ్రామ విద్యార్థినీ, విద్యార్థులకు శుక్రవారం గ్రామ సర్పంచ్, పాలకవర్గసభ్యులు పరీక్షా కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 10 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షా కిట్లు అందజేసిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం పూర్తిచేసి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని ప్రకటిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, గ్రామస్థులతో పాటు పదవతరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలలో పనులు సమర్ధవంతంగా నిర్వహించాలి : షాబాద్ ఎంపీడీవో అపర్ణ




షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 06)రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో అపర్ణ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాబాద్ ఎంపీడీవో అపర్ణ మాట్లాడుతూ... మండలంలోని గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీపీలు ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం గ్రామ పంచాయతీలలో సమర్ధవంతంగా పనులు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, డ్రైనేజీ సమస్యలను, ఇతర లోటుపాట్లను గమనించి పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎంపీఓ నాసరయ్య, ఏఈ (ఆర్డబ్ల్యూఎస్) చంద్రమోహన్, వైద్యాధికారి తబుసుం, ఏపీఓ వీరా సింగ్, ఏపీఎం నరసింహులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వైకల్ కేన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా

▶▶ మహిళా దినోత్సవం నుంచి జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ ▶▶ 14 15 ఏళ్ల 47 వేల బాలికలను గుర్తించిన వైద్యశాఖ

▶▶ ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాట్లు పూర్తి : డీఎంహెచ్ఓ డాక్టర్ సి. ఉమాగౌరీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 06)ః సర్వైకల్ కేన్సర్ నివారణకు కీలకమైన హెచ్పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అందించేందుకు వైద్యారోగ్యశాఖ సన్నద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ఈ టీకాను ఇవ్వనున్నారు. జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థల ఆధారంగా 14 ఏళ్లు పూర్తి చేసి 15 ఏళ్లు నిండని బాలికలు మొత్తం 47 వేల మందిని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ టీకాను అందించేందుకు మూడు నెలల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నారు.

మహిళా దినోత్సవం నుంచి ప్రారంభం

ఇప్పటివరకు హెచ్పీవీ టీకా ప్రధానంగా ప్రైవేట్ వైద్యసంస్థల్లో మాత్రమే అందుబాటులో ఉండేది. ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అందించనున్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ టీకా ప్రవేశపెడుతున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. విద్యార్థి దశలోనే టీకా వేయడం వల్ల భవిష్యత్తులో సర్వైకల్ కేన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.

సర్వైకల్ కేన్సర్‌కు రక్షణ:

ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో వచ్చే కేన్సర్లలో సర్వైకల్ కేన్సర్ నాలుగో స్థానంలో ఉందని వైద్యులు తెలిపారు. దేశంలో మహిళల్లో ఇది ఏడవ అత్యంత సాధారణ కేన్సర్‌గా గుర్తించారు. హెచ్పీవీ వైరస్ దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్ వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. చిన్న వయసులో వివాహం, వ్యక్తిగత పరిశుభ్రత లోపం వంటి కారణాలు కూడా ఈ వ్యాధికి దారితీస్తాయని పేర్కొన్నారు. హెచ్పీవీ టీకా తీసుకుంటే సర్వైకల్ కేన్సర్ నుంచి 95 శాతం వరకు రక్షణ లభిస్తుందని వైద్యులు వివరించారు.

మూడు నెలల ప్రత్యేక డ్రైవ్:

ఈ టీకాను గార్డాసిల్ 4 పేరుతో ఒకే మోతాదుగా 0.5 మిల్లీ లీటర్ల పరిమాణంలో ఇంట్రామస్కులర్ పద్ధతిలో ఎడమ పైచేతికి ఇస్తారు. గర్భిణులు, అలర్జీ సమస్యలు ఉన్నవారు లేదా ఇప్పటికే ఈ టీకా తీసుకున్నవారు మళ్లీ తీసుకోరాదని వైద్యులు సూచించారు. జిల్లాలో మూడు నెలల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి టీకా అందించనున్నారు. అనంతరం సాధారణ టీకా కార్యక్రమంలో భాగంగా కొనసాగిస్తారు. మూడు నెలల తర్వాత ప్రతి బుధవారం, శనివారం రోజుల్లో మాత్రమే ఈ టీకా ఇవ్వనున్నారు.

ప్రభుత్వ ఆదేశాలతో అమలు: డీఎం హెచ్ఓ డా. ఉమా గౌరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆదేశాలు అందిన నేపథ్యంలో జిల్లాలో ఈ కార్యక్రమం అమలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ సి. ఉమాగౌరీ తెలిపారు. భవిష్యత్తులో సర్వైకల్ కేన్సర్ నివారణలో ఈ టీకా కీలకంగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 06)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ అయిన పిల్లల భద్రత మరియు డ్రగ్స్ నిర్మూలనపై వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది సమన్వయంతో క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలను చైతన్యపరిచారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని 4 గ్రామాల చొప్పున, జిల్లా వ్యాప్తంగా మొత్తం 80 గ్రామాలలో ఈ అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అధికారులు డ్రగ్స్ మహమ్మారి వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, యువత వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును ఎలా నాశనం చేసుకుంటున్నారో సోదాహరణంగా వివరించారు. పరిగి సబ్ డివిజన్‌లోని కొడంగల్ పట్టణంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా గారు ముఖ్య అతిథిగా హాజరై భారీ 2కె రన్‌ను ప్రారంభించారు. అనంతరం పరిగి నియోజకవర్గ పరిధిలోని మాదారం గ్రామంలో ఈగల్ టీమ్ డైరెక్టర్‌తో కలిసి ఎస్పీ గారు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. దోమ మండలంలోని దోమ, దిర్సంపల్లి గ్రామాలలో; కుల్కచర్ల, బందేన్ కిచర్ల గ్రామాలలో; మరియు చెంగోముల్ పరిధిలోని మన్నెగూడ, పుదూర్, మిర్జాపూర్ గ్రామాలలో ఆయా పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ర్యాలీలు, సదస్సులు మరియు ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించారు. తాండూరు సబ్ డివిజన్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, కరణ్‌కోట్ పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో యువత కోసం ప్రత్యేకంగా వాలీబాల్ మరియు క్రికెట్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. యాలాల మండలంలోని రాస్నం, అగనూర్ గ్రామాలలో మరియు పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు మరియు మానవ హారాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపారు. వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వికారాబాద్ పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వాకర్స్‌తో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. మోమిన్‌పేట్ మండలంలోని మేకవనంపల్లి, ఎన్కతల, మొరంగపల్లి గ్రామాల్లోని పాఠశాలలు మరియు రైతు వేదికల వద్ద ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నార్కోటిక్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 పై అవగాహన కల్పించారు. అలాగే నవాబుపేట మండలంలోని పుల్మామిడి, దాతాపూర్ మోడల్ స్కూల్; ధారూర్, నాగసముందర్ గ్రామాలు; కోటపల్లి, ఎన్నారం గ్రామాలు; మరియు బంట్వారం మోడల్ స్కూల్, తురుమామిడి గ్రామాలలో ఆయా పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ర్యాలీలు, సదస్సులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ అవగాహన సదస్సులలో అధికారులు ముఖ్యంగా 'షీ టీమ్స్' ప్రాముఖ్యతను మరియు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టడానికి ఉద్దేశించిన పోక్సో (చట్టం గురించి, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామాలలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఆటపాటల వైపు మళ్లాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లాలోని సీనియర్ పోలీస్ అధికారులు, ఈగల్ టీమ్ అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

★ దోమ తహశీల్దార్ గోవిందమ్మ





దోమ, మేజర్ న్యూస్ (మార్చి 06)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, 5వ థీమ్ 'పిల్లల భద్రత – డ్రగ్స్ కు అడ్డుకట్ట' పై దోమ మండల పరిధిలోని దాదాపూర్, దిస్సంపల్లి, మోత్కూర్, దోమ మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోగ్రామస్తులు, విద్యార్థులతో, స్థానిక నాయకులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందనీ దోమ తహశీల్దార్ గోవిందమ్మ తెలిపారు. ఈ సందర్భంగా దోమ తహశీల్దార్ గోవిందమ్మ మాట్లాడుతూ.. డ్రగ్స్ అనే మహమ్మారి పట్ల యువత,విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత సరదాగా ప్రారంభమయ్యే చిన్న చిన్న అలవాట్లు కాలక్రమేణా ప్రాణాంతకమైన వ్యసనాలుగా మారి,వ్యక్తిగత జీవితంతో పాటు సమాజాన్ని కూడా సర్వనాశనం చేస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా పసిపిల్లలను డ్రగ్స్ ఊబిలోకి దించడం అనేది క్షమించరాని నేరమని,అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు స్నేహాలకు, అలవాట్లకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో కూడిన ఉత్తమ అలవాట్లను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. డ్రగ్స్ అనేది కేవలం ఒక వ్యక్తిగత సమస్య కాదని, ఇది ఒక 'ఆర్గనైజ్డ్ క్రైమ్' (వ్యవస్థీకృత నేరం) అని అభివర్ణించారు. మన రాష్ట్ర అభివృద్ధిని, దేశ భవిష్యత్తును దెబ్బతీయడానికి శత్రువుల చేతిలో డ్రగ్స్ ఒక మారణా యుధంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పౌరుడు ఈ విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో డ్రగ్స్ సరఫరా లేదా వాడకం గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా,విద్యార్థుల భద్రతపై దృష్టి సారిస్తూ వారికి 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే తమకు ఎదురయ్యే అసౌకర్యాలను గుర్తించి, ధైర్యంగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని,ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలే తప్ప పక్కదారి పట్టకూడదని హితబోధ చేశారు. డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు ఆర్థిక నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రమేష్,ఎంపీడీవో గ్యామా,ఎస్ఐ వసంత్ జాదవ్, హెడ్ కానిస్టేబుల్ భీమ్ రెడ్డి,ఉప తహసీల్దార్ నర్సింలు,గ్రామ సర్పంచ్ మాలిశివకుమార్ రెడ్డి,ఉపసర్పంచ్ కవిత రమేష్ యాదవ్,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,వార్డ్ సభ్యులు, వివిధ గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు గౌడ్, విజయ్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులుస్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం




కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 6): ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, కౌన్సిలర్ సుష్మ దామోదర్ తదితరులు 99 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డులో చెత్తను తొలగించడం, డ్రైనేజీల శుభ్రత, చెత్త సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, వైస్ చైర్మన్ శంకర్‌నాయక్, కౌన్సిలర్‌లు కృష్ణంరాజు, ఆర్.వాణిశ్రీ మధుసూదన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం పవిత్ర మాసం : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్ న్యూస్(మార్చి 06)రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 4 వార్డులో కౌన్సిలర్ బక్క రెడ్డి మాధవియాదిరెడ్డి ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రంజాన్ మాసం శాంతి సహనం సేవ భావాలకు ప్రత్యేకగా నిలుస్తుంది అన్నారు. ఇఫ్తార్ విందులు కులమతాలకు అతీతంగా ప్రజలను కలుపుతూ స్నేహ సంబంధాలను, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప సంప్రదాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మంగలి కళ్యాణియాదగిరి, మద్దెల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బక్క రెడ్డి రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ బ్యాగరి రాములు, ముడిమ్యాల సొసైటీ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, ముడిమ్యాల సర్పంచ్ గౌడిచెర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, నాయకులు నరేందర్ గౌడ్, పడాల రాములు, రవీందర్, మోసిన్, మైనార్టీ సోదరులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులకు ఎమ్మెల్యే, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాజీ ఎంపిపిల ఆశీస్సులు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 06): మాడ్గుల మండలం సుద్దపల్లి మాజీ సర్పంచ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ సర్పంచ్ యాచారం స్వరూపగౌడ్ దంపతుల కుమార్తె శ్రీవిద్య వివాహం ప్రదీప్‌గౌడ్‌తో మన్నెగూడ బిఎంఆర్ కన్వెన్షన్‌లో ఆడంబరంగా నిర్వహించినట్లు సుద్దపల్లి కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు నేనావత్ బాలునాయక్, జటావత్ లాలునాయక్‌లతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు వారు వివరించారు. అదే విధంగా మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మాడ్గుల మండల బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దండు కరుణాకర్‌గౌడ్, శంకర్, మాజీ వార్డుసభ్యులు ఏర్పుల శివలింగం తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించి వెంకటేశ్వర్లుగౌడ్ దంపతులను అభినందించినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డితో కలిసి సుద్దపల్లి సర్పంచ్ గజ్జె స్వాతిసత్యంగౌడ్, మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, నాగిల్ల సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఏఎమ్‌సి చైర్మన్ యాట గీతనర్సింహ్మా, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పాలకూర్ల అద్దాల రాములుగౌడ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు.

# రైతులు సాంకేతిక పద్ధతులు అనుసరించాలి : ఏడిఏ సురేష్ బాబు









మొయినాబాద్ మేజర్ న్యూస్ (మార్చి0 6) రైతులు పంట సాగులో ఆధునిక పద్ధతులను పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏ డి ఏ సురేష్ బాబు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులు సాంకేతిక పద్ధతుల్లో అనుసరించవలసిన విధానాలను ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఎరువులను వినియోగించుకునే విధానాల విషయంలో రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడిఏ సురేష్ బాబు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట సాగు చేసేటప్పుడు సాంకేతిక పద్ధతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన రైతులకు సూచించారు నర్సరీ ఏర్పాట్లు విధానాలు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు మామిడి పంటలో తాజా సాంకేతిక పద్ధతులు పంట నిర్వహణ విధానాలు ఎరువుల వినియోగ విధానం కూరగాయ పంటలో మల్చింగ్ ప్రాముఖ్యతపై ఆయన రైతులకు వివరించారు అలాగే వివిధ వ్యవసాయ పద్ధతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సహజ వ్యవసాయ అమలు విధానాలు నేల పరీక్షల ప్రాముఖ్యత పిఎం కిసాన్ పథకం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొత్త వరి రకాలు ఎరువుల బుకింగ్ యాప్ వంటి అంశాలపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు ప్రతి రైతు ఆధునిక వ్యవసాయ సాంకేతిక తను ఉపయోగించి పంటలను పండించినప్పుడే అధిక దిగుబడులు పెంచుకోగలుగుతారని రైతులకు సూచించారు మెట్ట సాగు ఉద్యాన శాస్త్రవేత్త గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే ఉద్యానవనాలపై దృష్టి సాధించినప్పుడే రైతులు అధిక లాభాలు పొందుతారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి కీర్తి ఏ ఈ ఓ సునీల్ ఏ కుమార్ మండలంలోని సర్పంచులు రైతులు పాల్గొన్నారు.


# గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

## సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్ గౌడ్



చేవెళ్ల, మేజర్ న్యూస్(మార్చి 06)గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆలూరు గ్రామ సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని ఆలూరు గ్రామంలోని 9వ వార్డులో శుక్రవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరించి ఆలూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామస్తులు నాపై ఉంచిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తానని తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా దర్గా వెనుక నుంచి మోకిలా శ్రీనివాస్ ఇంటి వరకు రోడ్డు చాలా ఇబ్బందిగా ఉండేదని, వారి ఇబ్బందులను గుర్తించి రోడ్డు వేయడం జరిగిందని చెప్పారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడమే ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మానసనవనీతం గౌడ్,వార్డు సభ్యులు పూలపల్లి మంజుల యాదయ్య, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి కుమార్తెకు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ఆశీస్సులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 06): మాడ్గుల మండలం కాట్రాగానితాండకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూర్యానాయక్ కుమార్తె వివాహం శుక్రవారం మాల్ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని గుడితాండ మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ కోఆప్షన్‌సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలతో పాటు వివిధ గ్రామాలు, తాండల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు స్వప్నసురేష్‌నాయక్ వివరించారు.

## ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లీంలకు ఖర్జూరా పండ్ల పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 06): రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం, మైనార్టీలకు ఖర్జురా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ముస్లీం, మైనార్టీ కుటుంబాలకు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సమకూర్చిన ఖర్జూరా పండ్లను ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల్, తలకొండపల్లి మండాలకు చెందిన 3600లకు పైగా ముస్లీం, మైనార్టీ కుటుంబాలకు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఖర్జూరా పండ్ల పంపిణీ చేపట్టడం జరిగిందని వివరించారు. రంజాన్ పండుగను ప్రజలంతా కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని, ముస్లీం, మైనార్టీలతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల పేదలందరికి ఐక్యతా ఫౌండేషన్ సంపూర్ణ సహకారం ఎల్లవేళలా ఉంటుందని రాఘవేందర్‌రెడ్డి పేర్కొన్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు, ముస్లీం, మైనార్టీలు పాల్గొన్నారు.

# నిఘా నేత్రాల నీడలో గ్రామాలు...

## గుళ్ళు ప్రార్థన స్థలాలు పోలీసుల మూడో కంటి చూపుతో పహారా....



మొయినాబాద్ మేజర్ న్యూస్( మార్చి 6 ) .... పోలీసు వ్యవస్థలో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయి వీటిని పోలీసుల మూడో కన్ను అని కూడా పిలుస్తారు ఇవి నేరాల నివారణకు దర్యాప్తుకు చాలా ఉపయోగపడుతున్నాయని సిఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ సి పి చేవెళ్ల జోన్ డిసిపి ఆదేశాల మేరకు దాతల సహకారంతో మొయినాబాద్ మున్సిపాలిటీ మండల పరిధిలోని గ్రామాల్లో గుళ్ళు మసీదులు చర్చి లతో పాటు గ్రామ కూడలిలలో ఇంతకుముందు ఉన్న సీసీ కెమెరాలతో పాటు సిపి ప్లస్ కెమెరాలు సోలార్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు కనకమామిడి సురంగల్ బాకారం నాగిరెడ్డి గూడ మేడిపల్లి తోల్కట్ట పెద్ద మంగళారం శ్రీరామ్ నగర్ అప్ప రెడ్డి గూడా చిలుకూరు గ్రామాల్లో దాతల సహకారంతో 50 సోలార్ కెమెరాలు 30 సిపి ప్లస్ కెమెరాలు అమర్చడం జరిగిందని అన్నారు చర్చి మసీదు గుళ్ళులలో 60 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు రెడ్డిపల్లి గ్రామంలో 20 చందానగర్ చౌరస్తాలో 4 ఎంకేపల్లి గ్రామంలో 22 ఎత్బార్ పల్లి గ్రామంలో 16 సీసీ కెమెరా పెట్టడం జరిగిందన్నారు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ కెమెరాలు 200 నిర్భయ ప్రాజెక్టు కింద 29 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని తెలిపారు ఈ కెమెరాల సహాయంతో ఎన్నో కేసులను చేదించడం జరిగిందన్నారు సీసీ కెమెరాలు ఉండడంవల్ల ఏదైనా నేరం జరిగినప్పుడు దానికి సంబంధించిన ఖచ్చితమైన ఆధారాలు సేకరించడంలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి అన్నారు నేరం జరిగిన ప్రదేశంలో ఎవరు వచ్చినా ఎటు వెళ్లారు అనేదాన్ని ఫుటేజ్ ఆధారంగా నిందితులను సులభంగా గుర్తించే వీలుంటుంది అన్నారు బహిరంగ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయని తెలిస్తే నేరస్తులు కూడా భయపడి తద్వారా నేరాలు తగ్గుతున్నాయని తెలిపారు సీసీ కెమెరాలు రాత్రి పగలు నిఘా ఉంచి పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించే విధంగా పోలీసులకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలి : ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 06) ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని ఎంపీడీవో కుసుమ మాధురి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొలి రోజు అధికారులు ఎంపీడీవో కార్యాలయం, పాత క్వార్టర్స్ ఆవరణ లలో శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అంతకుముందు సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కుసుమ మాధురి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం రోజు వారి కార్యక్రమాలు, విధి విధానాలను గూర్చి చర్చించి, కార్యక్రమాలలో విధిగా భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ప్రజా పాలనా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల స్థాయి అధికారులు మరియు సిబ్బంది శ్రమధానం కార్యక్రమం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీ ఓ లక్ష్మణ్, ఏ పీ ఓ మాధవ్ రెడ్డి, ఏపి ఎం నీరజ, అనిత, పి ఆర్ ఏఈ అభిషేక్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శరత్, డిప్యూటీ తహసీల్దార్ వినోద్, ఎంఈఓ పాండు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్. మైమూన, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత,టెక్నికల్ అసిస్టెంట్స్ దేవోజీ, జయమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్, మండల్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ కుమార్, సూపరింటెండెంట్ సుమలత, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న, సిబ్బంది రమేష్, శ్రీకాంత్, హాఫిజా, పార్వతమ్మ, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సెయింట్‌మేరీస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రులకు పాదపూజ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 06): మాడ్గుల మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో సంస్కార వికాస సాధన ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో చేపట్టిన యోగ విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గురూజీ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని జరిపించారు. పాఠశాల కరస్పాండెంట్ బీజు జోసెఫ్, ప్రిన్సిపల్ బీనాల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిహెచ్ఎమ్, గాయకులు బి.శంకర్, గాయకులు వేణు, ఉమాపతి, తిరుపతయ్యలతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి సురేష్‌గుప్త, గార్లపాటి నరేష్‌గుప్త, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా తమ తల్లిదండ్రులకు అత్యంత భక్తిశ్రద్ధలతో పాదపూజ నిర్వహించి తల్లిదండ్రుల పట్ల భక్తి, ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బీజు జోసెఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చిన్నతం నుండే దైవంతో పాటు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువుల పట్ల భక్తిభావం కలిగివుండాలని సూచించారు. యోగా విజ్ఞాన శిబిరం ద్వారాచిన్నారుల్లో సంస్కారాన్ని పెంపొందించేలా కృషిచేస్తున్న రమేష్ గురూజీ అభినంధణీయులని కరస్పాండెంట్ బీజు జోసెఫ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోండి

### ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు మైమున బేగం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 06 ): నేడు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు మైమున బేగం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శనివారము ఆమనగల్లు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా వైద్య శిబిరాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.

వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షల తో పాటు బీపీ ,షుగర్, మధు మోహం సాధారణ వ్యాధుల స్క్రీనింగ్, మాతా శిశు ఆరోగ్య సేవలు, దంత, కంటి, ఎముకల వైద్య నిపుణులు సేవలు అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు పంపిణీ అనంతరం ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆమెపేర్కొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 06)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తొలి రోజు మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలనా ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 3 నెలలు కావస్తున్నా మొక్కజొన్నల డబ్బులే మయే అనే శీర్షికకు ప్రభుత్వం స్పందన

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మార్చి:6): ఈ నెల 4 న సూర్య దినపత్రికలో వచ్చిన వార్త 3 నెలల కావస్తున్నా మొక్కజొన్నల డబ్బు లేమయే వార్తకు స్పందన. సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దాదాపు రాష్టం లో నీ 78.500 మంది రైతులు మొక్కజొన్నల ను విక్రయించారు అని ఆయన తెలిపారు. ఈ మూడు రోజుల లో రైతుల కాతల్లో జమ చేస్తారు అని ఆయన అన్నారు. మండలంలో నీ మొక్కజొన్న లు అమ్మిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతుల సొమ్ము కోసం ఎదురుచూసిన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా రైతుల అకౌంట్ల లో జమ చేయాలని వారు కోరుతున్నారు.

# ఉచిత వైద్య శిబిరం



షాబాద్, మేజర్ న్యూస్ (మార్చి 06)షాబాద్ మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో శుక్రవారం ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సేవామొబ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో గ్రామస్తులకు రక్తపోటు, మధుమేహం, రక్తహీనత వంటి పరీక్షలు నిర్వహించారు. ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు సామాజిక బాధ్యత విభాగం మేనేజర్ కృష్ణ, ఆర్ఎం రాజు, బిఎమ్ శ్రీశైలం, ప్రదీప్, గ్రామస్తులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.